క్లుప్తంగా

అంకితభావంతో పనిచేసినప్పుడే గుర్తింపు



మహబూబ్‌ఖాన్‌ను సత్కరిస్తున్న నాయకులు

కోవెలకుంట్ల: ప్రభుత్వ ఉద్యోగులు అకింత భావంతో పనిచేసినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందని బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సతీష్‌కుమార్ అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం మహబూబ్‌ఖాన్ వచ్చే నెల 31వ తేదీన పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో సోమవారం పాఠశాలలో పదవీ విరమణ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఈఓలు వెంకట్రామిరెడ్డి, వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మహబూబ్‌ఖాన్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీష్‌బాబు, సుబ్బారావు, శంకర్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలు

బేతంచెర్ల: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామస్థాయిలో బండలాగుడు పోటీలను నిర్వహించారు. గ్రామానికి చెందిన మెట్ల నాగి రెడ్డి వృషభాలు ప్రథమ స్థానం, చిన్న మాంచాలి వృషభాలు ద్వితీయ స్థానం, వలిసెల మద్దిలేటి స్వామి వృషభాలు తృతీయ స్థానం కైవసం చేసుకున్నాయి. వృషభాల యాజమానులకు ఆలయం తరఫున రూ. 5వేలు, రూ.3, రూ. 2 వేలు చొప్పున నిర్వాహకులు అందజేశారు.

ఒకే రోజు నాలుగు నామినేషన్లు దాఖలు

డోన్ టౌన్: ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం డోన్ నియోజకవర్గానికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. నంద్యాల పార్లమెంటు సభ్యులు డాక్టర్ పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి డోన్ ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మహేశ్వరరెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. అలాగే స్వతంత్ర అభ్యర్థిగా మండలంలోని వెంకటనాయునిపల్లె గ్రామానికి చెందిన అవుల మహేష్ యాదవ్ ఒక సెట్టు , టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి తరుపున లక్ష్మన్న ఒక సెట్టు, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తరుపున రామచంద్రుడు మరో సెట్టు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. మొత్తం నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు అయినట్లు ఆయన తెలిపారు.

ఇండిపెండెంట్ అభ్యర్థులుగా...

బనగానపల్లె రూరల్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కూడల వెంకటరెడ్డి, వై మధుకృష్ణ, గోగుల సుగుణమ్మ తమ నామినేషన్ల అందజేసినట్లు ఆర్‌ఓ కామేశ్వరరావు తెలిపారు.

జూనియర్ అసిస్టెంట్ మృతి

బనగానపల్లె రూరల్ : భూగర్భ గనుల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే యాసిన్(43) మృతి ఆలస్యంగా వెలుగు చూసింది. బనగానపల్లె పట్టణంలోని కేజీఆర్ కాంప్లెక్స్‌లో నివాసం ఉంటున్న ఈయన కొన్నిరోజుల కిందటే ఇంట్లోనే మృతి చెందడంతో దుర్గంధం వచ్చింది. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆయన మృతి వెలుగు చూసింది. భార్య ఊరికి వెళ్లడంతో అతిగా మద్యం సేవించి మృతి చెందింటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మద్యానికి పూర్తిగా బానిస అయినందన ఆరోగ్యం పూర్తిగా దెబ్బతినందని భార్య ఫిర్యాదులో పేర్కొంది. మృతుడికి భార్యతోపాటు కూతురు ఉన్నారు.

పేదలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి



మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న కాటసాని జయమ్మ

బనగానపల్లె : పేదలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ ప్రజలను కోరారు. సోమవారం సాయంత్రం మండలంలోని రాళ్లకొత్తూరు, రాళ్లకొత్తూరు తండా గ్రామాల్లో ఆమె ఎన్నిక ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ జనార్దన్ రెడ్డి, బనగానపల్లె ఎంపీటీసీ సభ్యురాలు జీటీ శ్రీవేణి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్‌తో కలిసి ఆమె విస్తృతంగా పర్యటించారు. ఆమె మాట్లాడుతూ పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. సంక్షేమ పాలన కొనసాగించేందుకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కాటసాని రామిరెడ్డి, పోచాబ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాటసాని జయమ్మ కోరారు. కార్యక్రమంలో ఆ యా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, కుమార్‌నాయక్, మల్లిరెడ్డి, చాకలి వెంకటయ్య, శివుడు, గోవింద్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, బాలుడు నాయక్, తూకరం నాయక్ పాల్గొన్నారు.

నేడు హనుమాన్ శోభాయాత్ర

డోన్ టౌన్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం చేపట్టనున్న శ్రీవీర హనుమాన్ విజయ శోభాయాత్రలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని విశ్వహిందు పరిషత్ డోన్ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సాయంత్రం 5గంటలకు పట్టణ సమీపంలోని ప్రభుత్వ ఐటీఐ పక్కన ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి శోభాయాత్ర ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు.

మంత్రి బుగ్గన విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ

డోన్ : ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి డోన్ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా సోమవారం డోన్ రిటర్నింగ్ అధికారి మహేశ్వరరెడ్డికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ అధ్యక్షులు నరసింహులు, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, అలేబాద్ నాయకులు బాల అయ్యన్న తదితరులు మంత్రి వెంట ఉన్నారు. ఈ మేరకు మంత్రి స్వగృహంలో బుగ్గన విజయాన్ని కాంక్షిస్తూ సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి స్వగృహం నుంచి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి ప్రత్యేక వాహనంలో ర్యాలీగా బయలుదేరారు. డోన్‌తోపాటు, బేతంచెర్ల, ప్యాపిలి మండలాల నుంచి పెద్దఎత్తున వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు తరలిరావడంతో పట్టణం కిక్కిరిసిపోయింది. రాగా తారక రామ నగర్, ఇందిరా నగర్ మీదుగా పాతబస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. ర్యాలీలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానుల నినాదాలు హోరెత్తాయి. జై జగన్.. జైజై బుగ్గన.. వైఎస్సార్ అమర్‌రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తప్పెట్లు , మేళతాళాలు, అభిమానుల కేరింతలతో పట్టణం హోరెత్తింది. బాణసంచా శబ్దాలతో పట్టణం దద్దరిల్లింది. పాతబస్టాండ్‌లో మంత్రితోపాటు ఎంపీ పోచాకు పొక్లెయిన్ ద్వారా గజమాల వేయడం చూపరులకు ఆకట్టుకుంది. కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, బుగ్గన సంజీవరెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, నాగరాజు, ఎర్రగుంట్లపల్లె వెంకటేశ్వర రెడ్డి, గజేంద్రనాథ్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలి, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజాహుసేన్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్, మురళీక్రిష్ణ, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నకేశవయ్యగౌడ్, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబురెడ్డి, బేతంచెర్ల, డోన్ ఎంపీపీలు బుగ్గన నాగభూషణం రెడ్డి, రేగటి రాజశేఖర్‌రెడ్డి, కురవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకోబరావు, జెడ్పీటీసీలు బద్దల రాజ్ కుమార్, బోరెడ్డి శ్రీరాంరెడ్డి, డోన్, బేతంచెర్ల మున్సిపల్ చైర్మన్‌లు సప్తశైల రాజేష్, చలంరెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్‌లు మెట్టు వెంకటేశ్వరరెడ్డి, కొత్తకోట చంద్రన్న యాదవ్, కమతం భాస్కర్‌రెడ్డి, గడ్డం భువనేశ్వరరెడ్డి, చిన్నసుంకయ్య, చిన్నపూజెర్ల రామచంద్రారెడ్డి, రాజా మురళీ కృష్ణ, బోరా మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుగ్గనకు మద్దతుగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు



బుగ్గన విజయాన్ని కాంక్షిస్తూ ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు,



బైక్ ర్యాలీగా వస్తున్న పాతపేట కార్యకర్తలు



ర్యాలీలో అభివాదం చేస్తున్న మంత్రి బుగ్గన, చిత్రంలో ఎంపీ పోచా



ర్యాలీలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఉత్సాహం

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- రోడ్‌షోలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బొందలదిన్నె రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

సంజామల: ప్రతి కుటుంబానికి మేలు చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీలు, కులమతాలు, వర్గాలకు అతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎం చేద్దామన్నారు. మండల పరిధిలోని మండలం కమలపురి, వసంతాపురం, బొందలదిన్నె, ఎగ్గోని, ముచ్చలపూరి గ్రామాలలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, నంద్యాల,కర్నూలు ప్రచార విభాగ జోనల్ ఇన్‌చార్జ్ పోచా శీలా రెడ్డి, శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగ కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, తులసిరెడ్డి, సర్వేశ్వర్ రెడ్డి, శ్రీరాం రెడ్డి, సత్యమయ్య, వైఎస్ ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి తదితరులతో కలసి ఎమ్మెల్యే కాటసాని రోడ్‌షో, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు అడుగడుగునా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. జగనన్న ప్రభుత్వపాలనలో సంక్షేమం, అభివృద్ధి ప్రతి గడపకు అందిందన్నారు. కరోనా కష్టకాలంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏ విధంగా ప్రజలకు అండగా నిలబడిందో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మంచి జరిగింది అనిపిస్తేనే ఫ్యాన్‌కు ఓటు వేయండి అని కోరిన దమ్మున్న సీఎం జగన్ అని కొనియాడారు. ప్రజల వద్దకే పాలన కొనసాగించేందుకు మరోమారు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ముచ్చలపురి దొర,క్రిష్ణ రెడ్డి, బొందలదిన్నె శ్రీనాథ్ రెడ్డి,"హో(త్రమాన్‌దిన్నె సూర్య నారయణ రెడ్డి, కిషోర్ రెడ్డి, జిల్లెల శంకర్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదు...

పొలికల్ హీరో అని చెప్పుకునే చంద్రబాబు తాను 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసినా ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎద్దేవా చేశారు. మూడుసార్లు సీఎం చేశా... నాకేమి కొత్తకాదని పదేపదే చెప్పుకునే బాబు ప్రజలకు ఉపయోగపడే ఒక్క మంచిపనైనా చేశారా అని ప్రశ్నించారు. మూడుసార్లు కూడా వెన్నుపోటు, అబద్దాలు, మభ్యపెట్టి సీఎం కుర్చీని ఎక్కాడని విమర్శించారు. దివంగనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు చెప్తే రుణమాఫీ,108,ఆరోగ్య శ్రీ,ఫ్రీజు రిమెంబర్‌మెట్స్ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు గుర్తుస్తాయని అన్నారు. అదే జగనన్న పేరు చేప్తే సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ, రైతు భరోసా, అమ్మఒడి, నాడు నేడు, వైస్సార్ చేయూత, ఆసరా... ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో పథకాలు గుర్తు వస్తాయన్నారు. చంద్రబాబూ... ఇలాంటి పథకం ఒక్కటైనా అమలు చేశావా అని నిలదీశాడు. మళ్లీ మాయమాటలతో మభ్యపెడుతున్న బాబుకు ఓటుతో మరోమారు గట్టిగా గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను క ఓరారు.

33 మంది వలంటీర్లు రాజీనామా

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 33 మంది వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. గుళ్లదూర్తి గ్రామ సచివాలయ పరిధిలో 22 మంది, కలుగొట్లలో నలుగురు, కోవెలకుంట్ల 1, 2, 3, 5 వ సచివాలయాల పరిధిలో ఏడుగురు రాజీనామా పత్రాలను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉండటంతో స్వచ్ఛందగా రాజీనామా చేశామన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన భీమునిపాడు గ్రామస్తులతో ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె రూరల్ : వైఎస్సార్‌సీపీలోకి వలసల పరంపర కొనసాగుతునే ఉంది. కోవెలకుంట్ల మండలం, భీమునిపాడుకు చెందిన 25 కుటుంబాలు ఆ పార్టీని వీడి సోమవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన కుమారుడు కాటసాని ఓబుల రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. భీమునిపాడు మాజీ సర్పంచ్ కొట్టాల మద్దిలేటి, బాలఓబులేసు, లక్ష్మయ్య, చంద్రుడు, నారాయణ తదితరులకు ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని వైఎస్సార్‌సీపీ విజయానికి కలిసి కట్టుగా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, భీమునిపాడు గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్ కుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాటసాని బీమా భరోసా'ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : నా పెద్ద కుమారుడు దివంగత కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాటసాని రామిరెడ్డి బీమా భరోసా పథకం అమలు చేస్తున్నామని, పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. సోమవారం స్థానిక స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీమాకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే వెల్లడించారు. రైతు కూలీలకు, చేతివృతు కార్మికులకు లారీ, ఆటో డ్రైవర్లు, ఎలక్ట్రికల్, పాలిష్ కటింగ్, మేస్త్రీలు, కార్పెంటర్ కార్మికులు, చిరువ్యాపారులు, కూలీలకు, టైలర్లు, దివ్యాంగులు తదితర పేదలకు ఈ పథకం వర్తిస్తోందన్నారు. పేదలకు ఒక భరోసా కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ బీమా పథకం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకంలో నమోదు చేసుకున్న పేదలకు ప్రమాదం జరిగితే రూ.25వేల, మరణిస్తే రూ.1.25 లక్షల బీమా మొత్తంతో పాటు ఒక నెలకు సరిపడ నిత్యావసర సరకులు ఉచితంగా కాటసాని నాగార్జునరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. పేదలు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు తమకు అందజేస్తే, బీమా మొత్తం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా తామే చెల్లించి ఉచితంగా బీమా సౌకర్యం కలిస్తామని వివరించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అత్తార్‌జాహెద్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దం రెడ్డి రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు



మహిమారాణి(582),గుణామృత(581), ప్రశాంతి(580),మెర్సీ(577),ధరణి లక్ష్మి(570) హరి ప్రియ (569)

కోవెలకుంట్ల: పదవ తరగతి పరీక్షా ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించారని హెచ్‌ఎం మహబూబ్‌ఖాన్ తెలిపారు. ఆఫ్రిన్ 541 మార్కులు సాధించగా కౌసర్ – 526, షబీరూన్ – 500 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. పట్టణ శివారులోని గురుకుల పాఠశాలలో 98.7 శాతం ఉత్తీర్ణత పొందినట్లు ప్రిన్సిపాల్ సౌభాగ్యలక్ష్మి తెలిపారు. మహిమారాణి 582 మార్కులు, ప్రశాంతి– 580, మెర్సీ –577, జోగి చరిష్మకు 475 మార్కులు వచ్చాయన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో 77 శాతం ఉత్తీర్ణత సాధించగా గుణామృత 581 మార్కులు, సమీర 575, గీతారాణి 574 , షాజియా 557, శివ మంజులేఖ 540, మంజుశ్రీ 520 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం అరుణకుమారి తెలిపారు. అదేవిధంగా గుళ్లదూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 77 శాతం, భీమునిపాడు జెడ్పీ పాఠశాలలో 88 శాతం, రేవనూరు జెడ్పీ పాఠశాలలో 73.5శాతం, కోవెలకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 62.7 శాతం మంది విద్యార్థులు వివిధ శ్రేణుల్లో ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకట్రామిరెడ్డి వెల్లడించారు.

అవుకు (కొలిమిగుండ్ల): అవుకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పది పరీక్షల్లో సత్తా చాటారు. సుంకేసుల ఉన్నత పాఠశాలకు చెందిన అర్చనకు 569 మార్కులు, అవుకు బాలికల పాఠశాలకు చెందిన దివ్యకు 568, అవుకు బాలుర పాఠశాల విద్యార్థి ధరణ్‌కుమార్‌కు 566, సంగపట్నం పాఠశాలకు చెందిన హర్షవర్ధన్ ఆచారికి 556, అవుకు మోడల్ స్కూల్ విద్యార్థి నాగవరణ్‌కు 563 మార్కులు సాధించారు.



లక్ష్మి జగదీష్ 560

సంజామల: మండల పరిధిలోని ఆకుమల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ధరణి లక్ష్మి ఎస్‌ఎస్‌సీలో 570 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండలంలో మొత్తం 83.7 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ ఈశ్వరయ్య తెలిపారు. సంజామల ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఎ.హరి ప్రియ 569 మార్కులు, ఎల్ లక్ష్మి జగదీష్ 560 మార్కులు సాధించారన్నారు.

పది ఫలితాల్లో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు ఉత్తమ మార్కులు



శ్వేత,583, మహేష్‌బాబు,579, అలిహా సుల్తానా,556

బనగానపల్లె రూరల్ : పదవ తరగతిలో బనగానపల్లె మండలంలో ఉన్న మొత్తం 15 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి విద్యార్థినీ,విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ స్వరూపరాణి తెలిపారు. మొత్తం మండలంలో 81 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. బనగానపల్లె జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన వై శ్వేత 583 మార్కులు, ఏపీ మోడల్‌స్కూల్ విద్యార్థి వై మహేష్ బాబు 579 మార్కులు, పలుకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని వీ పూజిత 517 మార్కులు సాధించిందని ఎంఈఓ తెలిపారు. కేజీబీవీ పాఠశాల అత్యధికంగా 97 శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు.

అబ్దుల్లాపురం ఉన్నత పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత

కొలిమిగుండ్ల: పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు మండల వ్యాప్తంగా 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. అబ్దుల్లాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థినులు అలిహా సుల్తానాకు 556 మార్కులు, సాయి సుష్మితకు 541 మార్కులు వచ్చాయి. పది మంది విద్యార్థులకు 500పైగా మార్కులు వచ్చాయి. బెలుం ఉన్నత పాఠశాలలో 54 శాతం, తిమ్మనాయినపేట 93 శాతం, యర్రగుడి 92 శాతం, చింతలాయిపల్లె 88 శాతం, కనకాద్రిపల్లె 56 శాతం ,పెట్నికోట 38 శాతం, కొలిమిగుండ్ల 52 శాతం, అంకిరెడ్డిపల్లె 59 శాతం, గొర్విమానుపల్లె 80 శాతం, మోడల్ స్కూల్ 87 శాతం, కస్తూర్బాలో 66 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



మధు పావని(590) భువన (586), దాదారాజ్ అలిబేగ్ (586)ను అభినందిస్తున్న అధ్యాపకులు



కె.సుదర్శన్ 588, అనుశ్రీ 587, మౌనిక 584



తేజవర్ధన్ 570

డోన్ టౌన్ : పది పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. మండలం మొత్తంగా 67శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ ప్రభాకర్ తెలిపారు. మోడల్ స్కూల్లో 101 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 100 మంది పాస్ అయ్యారు. కె.సుదర్శన్ 588 మార్కులు, అనుశ్రీ 587, మౌనిక 584 మార్కులు సాధించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు 74శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ తెలిపారు.




భవ్య శ్రీ (580),వెంకట శ్రీకాంత్(579), మమత(574)



మనోజ్ కుమార్(569)

10వ తరగతి ఫలితాల్లో మోడల్ స్కూలు విద్యార్థులు ప్రతిభ

బేతంచెర్ల : పది పరీక్ష ఫలితాల్లో 92 శాతం సాధించి ఏపీ మోడల్ స్కూలు విద్యార్థులు ప్రతిభ చాటారు. సీహెచ్ భవ్యశ్రీ 580 మార్కులు సాధించగా, పుట్ట వెంకట శ్రీకాంత్ 579, పుసుపుల మనోజ్ కుమార్ 569 మార్కులు సాధించారు. విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియదాసు, అధ్యాపకులు అభినందించారు. అలాగే కస్తూరిర్బా విద్యాలయంలో జీ మాసన 574 మార్కులు, ఎం, పేండేకల్లు జెడ్పీ హైస్కూలు విద్యార్థి నీలావతి 553, ముద్దవరం జెడ్పీ హైస్కూలు షరన్మయి 550, మెయిన్ జెడ్పీ హైస్కూలు విద్యార్థి డీ ఎల్ల క్రిష్ణ 526 మార్కులు సాధించారు. అలాగే శ్రీనారాయణ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థి మధు పావని 590 మార్కులు సాధించగా బీ. భువన శ్రీ, దాదారాజ్ అలీబేగ్ 586, అక్షయ 585 మార్కులు సాధించడంతో అధ్యాపకులు అభినందించారు.



అమృత (567),రియాశ్రీ (564), అఖిల (562)

ప్యాపిలిలో 90.34 శాతం ఉత్తీర్ణత

ప్యాపిలి: మండల పరిధిలోని 13 ఉన్నత పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు 90.34 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 103 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 102 మంది ఉత్తీర్ణులయ్యారు. కేజీబీవీలో 33 మంది విద్యార్థినులు గాను 32 మంది ఉత్తీర్ణులయ్యారు. అలేబాదుతండాలో ఆశ్రమ పాఠశాలలో నలుగురు విద్యార్థులకు గాను నలుగురు ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ వెంకటేశ్ నాయక్ తెలిపారు. అత్యధికంగా పీఆర్ పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన అమృత 567 మార్కులు, ప్యాపిలి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన రియాశ్రీ 564 మార్కులు, అఖిల 562 మార్కులు సాధించారన్నారు.

'పది' పరీక్షా ఫలితాలలో శ్రీ సుధ స్కూల్ ప్రతిభ



ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో శ్రీసుధా స్కూల్ యాజమాన్యం



ఆయేషా 593/ 600 | సుహాన 590 /600 | బావన 590/ 600



తేజశ్విని 587/ 600

డోన్: పదవ తరగతి పరీక్షా ఫలితాలలో స్థానిక శ్రీసుధ విద్యా సంస్థల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఆయేషా ఏకంగా 593 మార్కులు సాధించింది. అదేవిధంగా సుహానా, భావన 590, తేజశ్విని 587 మార్కులు సాధించారు. ఈ విద్యా సంస్థ నుంచి 149 విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 77 మందికి 500 పైగా మార్కులు తెచ్చుకున్నారు. ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది.

పది ఫలితాల్లో 'ప్రైవేట్' సత్తా

కోవెలకుంట్ల: 2023–24 విద్యా సంవత్సర పదవ తరగతి ఫలితాల్లో కోవెలకుంట్ల పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. సప్తగిరి హైస్కూల్‌లో సాయిజ్యోతిక 586, సుదీప్తి 576, వరుణ్‌తేజ్ 568, ఉసేన్‌వలి 568 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి తెలిపారు. ప్రగతి స్కూల్‌లో హర్షిణి 583 మార్కులు, షాజియా తబస్సుమ్ 580, ఉసేన్‌వలి 571 మార్కులు పొందినట్లు హెచ్‌ఎం అరిఫాబేగం పేర్కొన్నారు. చిదానంద పబ్లిక్ స్కూల్‌లో సాయినిఖిల్ 585, సదామహేక్ 585, ఉదయ్‌గౌడ్ 568, అవినాష్ 566, ఉండ్రాళ్ల మౌనిక 516 మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం గురుస్వామి చెప్పారు. ఆదర్శ ఉన్నత పాఠశాలలో రూపస్ఫూర్తికి 517 మార్కులు వచ్చినట్లు కరస్పాండెంట్ శ్రీనివాసయాదవ్ తెలిపారు. వికాస్ హైస్కూల్‌లో సయ్యద్ సమీర్ ఫాతిమా 577 మార్కులు, శ్రీలత 575, హీనా కౌసర్ 573 మార్కులు దక్కించుకున్నట్లు కరస్పాండెంట్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

డోన్ టౌన్ : ప్రజలకు, ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు మంగళవారం డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శశిభూషణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23న ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ప్రయాణికులు, ప్రజలు తమ సూచనలు, ఫిర్యాదులు 9959225795 సెల్‌ఫోన్‌కు తెలుపాలని ఆయన కోరారు.